# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి
- కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగులతో కలిసి ఆడిపాడిన కలెక్టర్

ములుగు టౌన్, అక్టోబర్ 20 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద మహిళా ఉద్యోగులతో కలిసి కలెక్టర్ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ వేడుకల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే స్వీప్ ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్న మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డీపీవో వెంకయ్య, డీడబ్ల్యూవో ప్రేమలత, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి పోలు రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.


మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి


నినాదాలు చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

## నాగజ్యోతిని గెలిపించుకుంటాం

### మండల వడ్డెర సంఘం నాయకుల తీర్మానం

మంగపేట, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మండల వడ్డెర సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన సంఘ సమావేశంలో తీర్మానం చేశారు. అనంతరం ఆ సంఘం మండలాధ్యక్షుడు బత్తుల వెంకన్న మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చే తమ సంఘమంతా బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. సమావేశంలో మండల నాయకులు తురక శ్రీను, నర్రా నాగరాజు, నర్రా వెంకన్న, బత్తుల వీరబాబు, నర్రా కన్నయ్య, వేముల లక్ష్మయ్య, పల్లపు సతీశ్, వేముల సమ్మయ్య, మంజుల కృష్ణ, బత్తుల సాంబశివరావు, నాగరాజు, అంజిరావు పాల్గొన్నారు.


నిందితుడిని చూపుతున్న పేరూరు పోలీసులు

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

వాజేడు, అక్టోబర్ 20 : మండలంలోని కృష్ణాపురం వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టగా ఛత్తీస్‌గఢ్ నుంచి గుడుంబా తీసుకొస్తున్న చెరుకూరు గ్రామానికి చెందిన పెండతోట మల్లాచారిని అరెస్ట్ చేసినట్లు పేరూరు ఎస్సై గొర్ల రమేశ్ తెలిపారు. అతని నుంచి 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, బైక్‌ను సీజ్ చేశామన్నారు. అనంతరం అనంతరం రూ. లక్ష పూచీకత్తుపై తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

వెంకటాపూర్, అక్టోబర్ 20 : చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని అందుగులమేదిలో చోటుచేసుకుంది. ఎస్సై చల్లా రాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోట రాములు (40) మంగళవారం సాయంత్రం చేపల వేటకు గ్రామ సమీపంలోని రామచంద్రు కుంటకు వెళ్లగా అతడి భార్య పుట్టింటికి వెళ్లింది. శుక్రవారం తాటి చెట్లు ఎక్కేందుకు వెళ్లిన గౌడలకు కుంటలో మృతదేహం కనిపించగా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతుడిని రాములుగా గుర్తించారు. మృతదేహం కుళ్లిపోవడంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి సోదరుడు మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుదాఘాతంతో రైతు..

మంగపేట, అక్టోబర్ 20 : మండలంలోని కమలాపురానికి చెందిన రైతు దిడ్డి సాంబయ్య (59) శుక్రవారం సాయంత్రం తన పొలం సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజు వేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సాంబయ్య గ్రామ శివారులో తనకున్న పొలంలో వరి పంట సాగు చేస్తున్నాడు. అయితే త్రీఫేజ్ సరఫరా నిలిచి మోటర్లు నడవకపోవడంతో ఫ్యూజు వేసేందుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేశాడు. ఈ క్రమంలో ఒక ఫేజ్‌కు విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

## మద్దులపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కాటారం, అక్టోబర్ 20 : జయశంకర్ జిల్లా కాటారం మండలంలోని మద్దులపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు మౌనిక, ప్రియాంక, ఏఎన్ఎంలు నాగరాణి, పార్వతి, సుజాత, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరం




సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో హేమలత

ఏటూరునాగారం, అక్టోబర్ 20 : మానవ అక్రమ రవాణా నేరమని సీడీపీవో హేమలత, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కో ఆర్డినేటర్ వై చంద్రయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక మంది మహిళలు, యువతులు అక్రమ రవణాకు గురవుతున్నారని పేర్కొన్నారు. దీనిని నివారించేందుకు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు అంగన్‌వాడీ కార్యకర్తలు దోహదపడాలన్నారు. ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో ఐసీడీఎస్, జ్యుడీషియల్, పోలీసు శాఖల సమన్వయంతో 28 వేల మంది అమ్మాయిలు, మహిళలను కాపాడినట్లు వారు తెలిపారు. నేటి యువత ఇంటర్నెట్, మొబైల్ ద్వారా సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు లఘు చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో ప్రేమలత, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు చంద్రకళ, కమల, విజయకుమారి, విజయలక్ష్మి, శ్రీ విద్య, అఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీని పరిశీలించిన డీఎస్పీ


వాహనాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్పీ రవీందర్

వెంకటాపూర్, అక్టోబర్ 20 : మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలను ములుగు డీఎస్పీ రవీందర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, సరైన పత్రాలు లేకుండా రూ. 50 వేలకు పైగా నగదును కలిగి ఉండొద్దని సూచించారు. ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని సిబ్బందిని డీఎస్పీ ఆదేశించారు. ఆయనతో పాటు ఎస్సై చల్లా రాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి

వెంకటాపూర్, అక్టోబర్ 20 : తండాలను జీపీలుగా చేసి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి గిరిజనులు అండగా ఉండాలని డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పాపయ్యపల్లి ఎస్టీ తండాలో గ్రామ అధ్యక్షుడు సూత్రపు కరుణాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించి ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం 100 ఓట్ల ఇన్‌చార్జిలు, ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపు స్వప్నా వాసుదేవరెడ్డి, గాజుల సాంబయ్య, భూపెల్లి సంపత్, ప్రశాంత్, రామచందర్, శంకరయ్య, వీరన్న, సదయ్య, సమ్మిలు నాయక్, రమేశ్ నాయక్, నరేశ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఓదెలు, భద్రయ్య, సాయికిరణ్, రాజేందర్, మల్లయ్య, రవి, రాజయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని గద్దె దింపి దేశాన్ని రక్షించుకుందాం

వాజేడు, అక్టోబర్ 20 : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళలపై దాడులు జరుగుతున్నాయని, దానిని గద్దె దింపే వరకు పోరాటం చేసి దేశాన్ని రక్షించుకుందామని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె గుడిసెవాసులతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు త్వరితగతిన అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు చిట్టిబాబు, కొప్పుల రఘుపతిరావు, బచ్చల కృష్ణబాబు, గుగ్గిల్ల దేవయ్య, జెజ్జరి దామోదర్, బచ్చల సౌమ్య, పాయం కుమారి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అలంకరణలో దుర్గామాత

ఏటూరునాగారం, అక్టోబర్ 20 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రంలో దుర్గామాతను సరస్వతి మాతగా అలంకరించారు. మండల కేంద్రంలోని రామాలయం, సాయిబాబా ఆలయం, శివాలయం, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ స్థలంలో స్టార్ యూత్ ఉత్సవ కమిటీ నిర్వహించిన వేడుకల్లో హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టగా, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. దాతలు గంజి పెద్దిశ్‌కుమార్, మానస దంపతుల సహకారంతో నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ, సుదర్శన్ శర్మ, నిర్వాహకులు వెలకుర్తి లక్ష్మణాచారి, పర్వతాల ప్రసాద్, పున్నెం కిరణ్, మడిగల నరేశ్, ముక్కెర నరేశ్, మడిగల సురేశ్, ముక్కెర భిక్షపతి, మోడెం రమేశ్, అలువాల శ్రీనివాస్, పోగుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మంగపేటలో..**

మంగపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత శుక్రవారం సరస్వతీ దేవిగా దర్శనమిచ్చింది. మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి, కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట గ్రామాల్లోని మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఉత్సవ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


ఏటూరునాగారం : అన్నదానం చేస్తున్న వలియాబీ

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పాలంపేట ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, వెంకటాపూర్ జీపీ ఆవరణలోని దుర్గామాతలు శుక్రవారం సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. సర్పంచ్ మెడబోయిన అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు కొంక జనార్దన్, మార్క రాజు, శ్రీరాముల రాజు, బొమ్మ రవి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, అరవింద్ పాల్గొన్నారు.